ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY 5

శ్రీ సత్యసాయి జిల్లా వార్తలు

ఆదివారం 7 ఏప్రిల్ 2024



రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల జిల్లా ప్రజలు సాగు, తాగునీటికి కటకటలాడే పరిస్థితి నెలకొంది. కరువుకు ఆలవాలమైన జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు తపించారు. ఇందులో భాగంగానే హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను జిల్లాకు తరలించి చెరువులు, రిజర్వాయర్లను నింపారు. దీంతో ఏళ్లకు ఏళ్లు బీళ్లుగా ఉన్న భూములు సైతం సాగులోకి వచ్చి పచ్చదనం సంతరించుకున్నాయి. ఇదంతా గతం. ఈసారి తీవ్ర వర్షాభావానికి తోడు శ్రీశైలం జలాశయం నుంచి వచ్చిన నీటిని ఉమ్మడి జిల్లా అవసరాలకు వాడకుండానే కుప్పానికి తరలించి అధికార పార్టీ నాయకులు షో చేశారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పుంగపూరు కాలువలో కొన్ని నెలల పాటు నీరు తరలించారు. దీంతో జిల్లాలో మూడు రిజర్వాయర్లుతోపాటు జీడిపల్లి - పుంగనూరు, మడకశిర ఉపకాల కింద చెరువులన్నీ నీళ్లు లేక ఎండిపోయాయి. జిల్లాకు హంద్రీనీవా ద్వారా నీటి విడుదల ప్రారంభమైనప్పటి నుంచి రిజర్వాయర్లు, చెరువులు ఎండిపోవడం ఇదే తొలిసారి. దీనికి కారణమైన ప్రభుత్వ విధానాలపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువుల్లో నీరులేకపోవడంతో భూగర్భజలాలు అడుగంటి పంటలు ఎండిపోతున్నాయని వారు వాపోతున్నారు.




\- ఆంధ్రజ్యోతి, పుట్టపర్తి

- అడుగంటుతున్న రిజర్వాయర్లు
- బీడుగా మారుతున్న ఆయకట్టు
- తొలిసారి ఎండిపోయిన మడకశిర ఉపకాలువ
- తాగు, సాగు నీటి కష్టాలు మళ్లీ మొదటికి
- ప్రభుత్వ వైఫల్యంపై అన్నదాతల ఆగ్రహం
- ఎన్నికల ప్రచారంలో నిలదీతలు ప్రారంభం

జిల్లాలో తడారిన చెరువులు



మడకశిర ఉపకాలువ కింద ఎండిన ముత్యాలచెరువు



గొల్లపల్లి జలాశయంలో అడుగంటిన నీరు




మళ్లీ నీటి కరువు

నాటి జలకళ ఏదీ?

టీడీపీ పాలనలో హంద్రీనీవా ద్వారా తీసుకువచ్చిన కృష్ణా జలాలతో ఉమ్మడి జిల్లాలో చెరువులన్నీ నీటితో తొణికిసలాడేవి. దీంతో ఆయకట్టు భూములన్నీ సాగులోకి వచ్చాయి. జీడిపల్లి-పుంగపూరు ప్రధాన కాలువతోపాటు మడకశిర ఉపకాలువ కింద వందలాది చెరువుల్ని నింపగా ఏడాది పొడవునా జలకళ ఉండేది. కృష్ణా జలాలు రావడంతో చెరువుల కింద ఆయకట్టుతోపాటు బోరు బావుల్లో భూగర్భజలాలు పెరుగుతుండటంతో రైతన్నలు సాగువైపు పరుగులు పెట్టారు. వరి, వేరుశనగ, మల్బరీ, మొక్కజొన్నతో పాటు వాణిజ్య పంటలు సాగు చేశారు. మడకశిర ఉపకాలువ కింద రెండు దశాబ్దాల తరువాత చెరువుల కింద వరిమళ్లు వేశారు. ఇలాగే జీడిపల్లి- పుంగనూరు బ్రాంచ్ కాలువ కింద మారాల, చెర్లోపల్లి రిజర్వాయర్లతోపాటు రాప్తాడు, పుట్టపర్తి, ధర్మవరం, పుట్టపర్తి నియోజకవర్గాల్లో వందలాది చెరువులు కృష్ణాజలాలతో తొణికిసలాడే పరిస్థితి ఉండేది. దీంతో వలస వెళ్లిన రైతు కూలీలు సైతం తిరిగి పల్లెకు చేరి వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యా రు. చెరువులకు నీటి రాకతో ఆయకట్టు భూముల విలువ కూడా భారీగా పెరిగింది. అయితే ప్రస్తుతం కృష్ణా జలాలు రాకపోవడానికి తోడు తీవ్ర వర్షాభావంతో మళ్లీ కరువు ఛాయలు అలుముకున్నాయి.




ఏడాది కిందట నీటితో కళకళలాడుతున్న గొల్లపల్లి రిజర్వాయర్(ఫైల్)



నేడు మడకశిర ఉపకాలువ ఇలా..


ప్రభుత్వ నిర్వాకంతో నీరులేక వెలవెల

ప్రభుత్వానికి ముందుచూపు కొరవడటంతో జిల్లాకు వరప్రదాయినిగా భావించే హంద్రీనీవా కాలువ కింద జలాశయాలు, చెరువుల్ని నీటితో నింపలేకపోయారు. ఈనేపథ్యంలో జలాశయాలు, చెరువుల్లో నీరులేక భూగర్భజల మట్టం తగ్గిపోయింది. దీంతో సాగు, తాగునీటికి ప్రమాద ఘంటికలు మోగాయి. గత ఏడాది ఆగస్టు 16న శ్రీశైలం జలాశయం నుంచి హంద్రీనీవాకు విడుదల చేసిన నీటిలో కేటాయించిన టీఎంసీలలో సగమే ఎత్తిపోయడంతో సకాలంలో జలాశయాలను నింపలేకపోయారు. కాలువలో ఫిబ్రవరి చివరి నాటికి 9.703 టీఎంసీలు జీడిపల్లి జలాశయానికి చేరినట్లు, రెండో దశలో మడకశిర, పుంగనూరు ఉప కాలువకు 6.658 టీఎంసీలను పంపినట్లు హంద్రీనీవా అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే ఏ రిజర్వాయర్, చెరువుల్ని నింపారో చెప్పలేకపోతున్నారు. ఎక్కడ చూచినా రిజర్వాయర్లలో అట్టడుగున నీరు ఉండగా, చెరువులన్నీ చుక్కనీరు లేక వెలవెలబోతున్నాయి. జీడిపల్లి నుంచి రెండో దశ కింద వచ్చిన నీరంతా మూడు నెలలుగా కుప్పానికి పుంగపూరు కాలువలో తరలించారు. అందుకే హంద్రీనీవాలో రెండో దశ కాలువ కింద గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి రిజర్వాయర్లకు అరకొర నీరిచ్చి ఎండబెట్టారు. ఈజలాశయాల్లో నీరులేకపోవడంతో వందలాది చెరువులకు నీరు ఇవ్వలేకపోయారు. దీనంతటికి వైసీపీ పాలకుల అసమర్థత, ముందుచూపు లేకపోవడమే కారణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మడకశిర ఉపకాలువకు చుక్క నీరివ్వలేదు

మడకశిర ఉపకాలువ కింద పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గంలో 265 చెరువుల్ని నింపాల్సి ఉంది. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి మడకశిర ఉపకాలువకు తొలిసారి 2018 మార్చిలో నీరు ఇచ్చారు. అప్పటి నుంచి ప్రతి ఏటా అక్టోబరు మాసం నుంచి ఏప్రిల్ దాకా సగం చెరువులను నింపుతూ వస్తున్నారు. అయితే ఈఏడాది గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి కాలువకు చుక్క నీరు ఇవ్వలేదు. ఈనేపథ్యంలో పెనుకొండ, హిందూపురం, మడకశిర ప్రాంతాల్లో వందలాది చెరువుల్లో నీరు అడుగంటాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో దాహం కేకలు వినిపిస్తున్నాయి. పాలకుల నిర్లక్ష్యం ఫలితంగానే తొలిసారిగా కాలువకు నీరు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న చోట మీ నిర్వాకం వల్లే చెరువులు ఎండిపోయాయని జనం నిలదీస్తున్నారు.



మడకశిర ఉపకాలువకు నీరివ్వకుండా ఎండబెట్టిన వైనం



నాడు మడకశిర కాలువలో నీటి గలగలలు (ఫైల్), ←

హిందూపురం సమీపంలో కొటిపి చెరువు ఇలా →



24 నుంచి వేసవి సెలవులు

కొత్తచెరువు, ఏప్రిల్ 6: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి సెలవులు ఈనెల 24 నుంచి ప్రారంభమవుతాయని జిల్లా విద్యాశాఖ అధికారిణి మీనాక్షి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉంటాయన్నారు. జూన్ 12 నుంచి పునఃప్రారంభమవుతాయని వెల్లడించారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయండి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్‌మీనా



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

పుట్టపర్తి, ఏప్రిల్ 6: సాధారణ ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్‌మీనా జిల్లా అధికారులను శనివారం ఆదేశించారు. విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవ రెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్లలో అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అధికారులకు శిక్షణా తరగతులు చేపట్టామన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ వివరించారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు రాష్ట్ర సరిహద్దులలో గట్టినిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జేసీ అభిషేక్‌కుమార్, సబ్ కలెక్టర్ అపూర్వభరత్, డీఆర్వో కొండయ్య, నియోజకవర్గ ఎన్నికల అధికారులు వెంకటశివరామిరెడ్డి, భాగ్యరేఖ, వంశీక్రిష్ణా, గౌరీశంకర్ పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్	సెహరీ
పుట్టపర్తి	6.36 ఆదివారం (సాయంత్రం)	4.48 సోమవారం (ఉదయం)
కదిరి	6.33 ఆదివారం (సాయంత్రం)	4.55 సోమవారం (ఉదయం)
ధర్మవరం	6.38 ఆదివారం (సాయంత్రం)	4.52 సోమవారం (ఉదయం)
హిందూపురం	6.36 ఆదివారం (సాయంత్రం)	4.56 సోమవారం (ఉదయం)
పెనుకొండ	6.34 ఆదివారం (సాయంత్రం)	4.53 సోమవారం (ఉదయం)

గొంతెండుతున్న గ్రామాలు

తాగునీటి కోసం వ్యవసాయ బోర్ల వద్దకు పరుగులు



పోతులవాండ్లపల్లిలో వ్యవసాయ బోర్ల వద్ద నీటిని పట్టుకుంటున్న గ్రామస్థులు

గాండ్లపెంట, ఏప్రిల్ 6: భూగర్భజలాలు అడుగంటడంతో గ్రామా ల్లో దాహం కేకలు వినిపిస్తున్నాయి. ప్రజలు తాగునీటి కోసం వ్యవసాయ బోర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. మండల వ్యాప్తంగా వేసవి ప్రారంభంలోనే పలు బోరుబావులు ఎండిపోయాయి. దీంతో నీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. మరికొన్నిచోట్ల మోటార్లకు మరమ్మతులు చేయించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మూగజీవాల దాహార్తిని తీర్చడానికి పాడిరైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల ట్యాంకర్ల ద్వారా వచ్చే నీటితో గొంతు తడుపుకుంటున్నారు. గ్రామీణ ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే మే, జూన్ నెలలో తాగు నీట ఎద్దడి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పాయకట్టు, పోతులవాండ్లపల్లి, దేవరచెరువుపల్లిలో తాగునీటి బోరు ఎడిపోయింది. దీంతో 20రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడిందని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామంలోని 50కుటుంబాలు తాగునీటి కోసం వ్యవసాయ బోర్ల వద్దకు పరుగులు తీస్తున్నట్లు ఆవేదన చెందుతున్నారు. మల్లమీదపల్లి పంచాయతీలోని కోటూరులో గత నెల రోజుల నుంచి తాగునీటి సమస్య నెలకొంది. ట్యాంకర్లలో అందిస్తున్న అరకొర నీటితోనే సర్దుకుంటున్నారు. చినక్క,గారిపల్లి, జీన్లకుంట, తుమ్మలబైలు పెద్దతండా తదితర గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఆయా గ్రామస్థులు వాపోతున్నారు. నూతనంగా బోర్లు వేయడానికి పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో సర్పంచ్‌లు కూడా నిస్సహాయస్థితిలో ఉండిపోయారు.



కోటూరులో ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న గ్రామస్థులు

వ్యవసాయ బోర్లే దిక్కు



తాగునీరు కావాలంటే వ్యసాయబోర్ల వద్దకు పరుగులు తీయాల్సిందే. గత 20రోజులనుంచి తాగునీటి బోరు ఎండిపోయింది. అధికారులు మా గ్రామంవైపు చూడటమే లేదు. వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకోవాలంటే వృద్ధులు, వికలాంగులకు చాలా కష్టంగా ఉంది. మూగజీవాల దాహార్తిని తీర్చలేక నానా తంటాలు పడుతున్నాం. ఇంతటి దారుణమైన ఇబ్బందులు ఎప్పుడు పడలేదు.

\- వెంకట్రాది నాయుడు, పోతులవాండ్లపల్లి

సమస్యను పరిష్కరిస్తాం

మండలంలో పలు గ్రామాలో తాగునీటి బోర్లు అడుగంటాయి. వాటికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని సమస్య పరిష్కరిస్తాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదు.

\- కిరణ్‌కుమార్‌రెడ్డి, జేఈ, ఆర్‌డబ్ల్యుఎస్

పోటెత్తిన భక్తులు

కిటకిటలాడిన ఖాద్రీశుడి ఆలయం

కదిరి, ఏప్రిల్ 6: పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి దర్శనానికి కదిరి చుట్టుపక్కల ప్రాంతలవారే కాకుండా కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఇబ్బందిలేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. మౌలిక సదుపాయాలను ఆయల అధికారులు ఏర్పాటు చేశారు. ఫాల్గుణ మాసం చివరి శనివారం కావడంతో ఆలయానికి భక్తుల తాకిడి పెరిగినట్లు అర్చకులు తెలిపారు.



భక్తులతో రద్దీగా ఉన్న ఆలయం

- వైసీపీ పాలనలో పని చేసిన పోలీసులు, గ్రామ అధికారులు

అంతా మనోళ్లే!

ఏళ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నవైనం

వీరంతా అనుకూలంగా ఉంటారనే భావనలో అధికారపార్టీ

తొత్తులు అంటూ ప్రతిపక్షాల ఆరోపణలు





ధర్మవరం రూరల్, ఏప్రిల్ 6: 'ఇక్కడ పనిచేస్తున్న అధికారులందరిని మేమే తెచ్చుకున్నాం. ఎన్నికల్లో మాకు తప్పకుండా సహకరిస్తారు. ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు ఎటువంటి అడ్డంకులు ఉండవు' అని అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు పేర్కొంటు న్నట్లు సమాచారం. హోంగార్డు నుంచి సర్కిల్ స్థాయి పోలీసుల వరకు అధికారపార్టీ నాయకులకు టచ్‌లోనే ఉన్నట్లు ప్రతిపక్షాలు సైతం ఆరోపిస్తున్నాయి. ధర్మవరం నియోజకవర్గంలోని గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీలు ఒక్కొక్కరు గత నాలుగైదేళ్ల ఒకేచోట పని చేస్తుండటంతో అక్కడి అధికారపార్టీ నాయకులతో సాన్నిహిత్యం బాగా ఏర్పడింది. ముందు నుంచి కూడా అధికారపార్టీ నాయకులు చెప్పిందే వేదంగా వీరు పని చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు కూడా ఆ అధికారులే విధులు నిర్వర్తిస్తుండటం అధికారపార్టీకి కలిసివచ్చే అవకాశం ఉందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఇప్పుడున్న అధికారులకు తెలిపినా పట్టించుకోరనే విమర్శలు ఆయా గ్రామాల ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. గ్రామాలకు సంబంధించి ఇన్‌చార్జ్ పోలీసులు రెండు మూడేళ్లుగా పని చేస్తుండటం, వైసీపీ వారితో స్నేహంగా ఉండటంతో ఎన్నికల్లో అక్రమాలను అదుపు చేయలేరన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

మా హయాంలోని పోలీసులే.. మాకేం భయం!

ఎన్నికల కోడ్ వచ్చినా అధికారపార్టీ నాయకుల ఆగడాలు, దాడులు ఆగలేదు. గతంలో ఉన్న పోలీసులే ఉండటం, వారితో సాన్నిహిత్యం ఉండటంతో వారు మరింత చెలరేగిపోతున్నారు. రెండురోజుల కిందట టీడీపీ, బీజేపీ ర్యాలీకి ఓ వ్యక్తి వెళ్లి జెండా పట్టుకుని వస్తున్నాడని అదే వార్డు కౌన్సిలర్ భర్త దాడికి పాల్పడటమే ఇందుకు నిదర్శనం. కోడ్ వచ్చినా ఇంత నిర్భయంగా దాడులు చేస్తున్నారంటే, అధికార పార్టీ నాయకుల ఆగడాలను నియంత్రించడంలో పోలీసులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏవైన కేసుల్లో ఉన్న ప్రతిపక్ష నాయకులను మాత్రం బైండోవర్ చేస్తామని బెదిరిస్తున్న పోలీసులు అధికారిపార్టీ వారిని మాత్రం గుట్టుచప్పుడు కాకుండా బైండోవర్‌లు చేసినట్లు సమాచారం. మా హయాంలో విధులు నిర్వర్తించినా పోలీసులు ఎన్నికల విధుల్లో ఉంటే మాకేం భయం అన్నట్లుగా అధికారపార్టీ నాయకుల ధోరణి ఉందని పలువురు పేర్కొంటున్నారు.

కోడ్ అమలులో నిర్లక్ష్యం

నియోజకవర్గంలో గ్రామపంచాయతీ అధికారులుగా ఐదేళ్ల నుంచి పని చేస్తున్నవారు ఉన్నారు. కొంతమంది 8ఏళ్లుగా పనిచేస్తున్నారు. వీరందరికి అధికారపార్టీ నాయకులతో మంచి సాన్నిహిత్యం ఉన్నట్లు ఆరోపణలున్నాయి. ఎన్నికల కోడ్ వచ్చి రెండురోజులు గడిచినా గ్రామాల్లో ఎమ్మెల్యే స్టిక్కర్లు, ప్రభుత్వపథకాల స్టిక్కర్లను తొలగించకపోవడం వీరి పనితీరుకు అద్దం పడుతోంది. పత్రికల్లో కథనాలు వచ్చాకే స్పందించే పరిస్థితి వచ్చింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించడంలో సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించారనే విమర్శలు అప్పట్లో వచ్చాయి.

ఉష్ణోగ్రతలు (శని)

	గరిష్ఠం	కనిష్ఠం
పుట్టపర్తి	41.0	27.0
కదిరి	41.0	26.0
ధర్మవరం	42.0	28.0
హిందూపురం	39.0	25.0
పెనుకొండ	39.0	26.0



విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీపీ ఆదినారాయణ

వైసీపీకి ఎంపీపీ రాజీనామా

ముదిగుబ్బ, ఏప్రిల్ 6: వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ బీసీ నేత ప్రస్తుత ముదిగుబ్బ ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణయాదవ్ వైసీపీకి గుడ్‌బై చెప్పారు. బి.కొట్టాల గ్రామంలోని ఎంపీపీ నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేశానని, కానీ కొందరు దుష్టశక్తుల కారణంగా పార్టీని వీడుతున్నానన్నారు. రైతు కుటుంబం నుంచి ప్రజాసేవే ధ్యేయంగా రాజకీయాల్లోకి వచ్చానన్నారు. బీసీ నేతలు ఎదుగుదల ఓర్వలేకనే పార్టీలో కొందరు అణగదొక్కుతున్నారన్నారు. ఏ త్వరలోనే తన సన్నిహితులతో చర్చించి భవిష్యత్తు ప్రణాళిక ప్రకటిస్తానన్నారు. ముదిగుబ్బ మండలం మలకవేముల ఎంపీటీసీ మంజునాథ్, నాగులగుబ్బల వైసీపీ నాయకుడు అమీర్ రాజీనామా చేయనున్నట్లు తెలిపారు.

తనకల్లు మార్కెట్‌యార్డు చైర్మన్ ..



ఈశ్వర్‌రెడ్డి

తనకల్లు, ఏప్రిల్ 6: మండలంలోని చీకటిమానుపల్లికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు, తనకల్లు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి శనివారం ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. పార్టీ సభ్యత్వానికి , అలాగే మార్కెట్‌యార్డు చైర్మన్ పదవికికూడా రాజీనామా చేశారు. అనంతరం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ పాలనలో ఘోరంగా విఫలమైందన్నారు. పార్టీలో వివక్షను తట్టుకోలేక రాజీనామా చేస్తున్నానన్నారు. రాజీనామా పత్రాన్ని మార్కెట్‌యార్డు కమిషనర్‌కు పంపినట్లు తెలిపారు. త్వరలోనే టీడీపీలో చేరనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రం మళ్లీ అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. కదిరి ప్రాంతంలో అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయని, అవి పరిష్కారం కావాలంటే టీడీపీ అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌తోనే సాధ్యమన్నారు. ఆయన విజయం కోసం తనవంతుగా కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం తనతో పాటు కొక్కంటికి చెందిన పాల్లేగాళ్ల వైవీ దినకర్‌ప్రసాద్‌నాయక్, చీకటిమానుపల్లి సర్పంచ్, ఎంపీటీసీ, మండలంలోని పలువురు వైసీపీ నాయకులు కందికుంట సమక్షంలో టీడీపీలోకి చేరనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

క్రీడల్..!

- కేవీకేల నిర్మాణంలో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం
- ఐదేళ్లలో ఒక్క స్టేడియమూ నిర్మించలేదు
- జిల్లాకు మంజూరైనవీ వెనక్కు...కలగానే స్టేడియం
- నిరాశలో క్రీడాకారులు, అభిమానులు

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 6: వైసీపీ ప్రభుత్వంలో క్రీడాశాఖ నిర్లక్ష్యానికి గురయ్యింది. జిల్లాకు మంజూరైన క్రీడా వికాస కేంద్రాలనూ (స్టేడియాలు) రద్దు చేశారు. జిల్లాకు టీడీపీ ప్రభుత్వం కేటాయించిన ఐదు కేవికేలు వెనక్కు వెళ్ళాయి. ప్రతి నియోజకవర్గానికి ఓ స్టేడియం నిర్మించి ప్రజలకు వాకింగ్, జిమ్‌తో పాటు క్రీడాకారులకు అనువుగా క్రీడాసాధన చేయడానికి అన్ని సదుపాయాలు కల్పించాలని మొదట ప్రభుత్వం భావించినా అమలు చేయడంలో విఫలమయ్యారు. గత ప్రభుత్వం ఉమ్మడి జిల్లాకు 19స్టేడియాలు మంజూరు చేస్తూ రూ.38కోట్ల నిధులు సైతం మంజూరు చేసింది. నాలుగు స్టేడియాలను నిర్మించి క్రీడాకారులకు అందుబాటులో ఉంచింది. అయితే మిగిలిన వాటిని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. వాటి నిర్మాణాలను పూర్తిగా నిలిపివేశారు. దీనిపై క్రీడాకారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీస వసతులు లేకపోవడంతో సాధన, శిక్షణ సంపూర్ణంగా చేయలేకపోతున్నామని క్రీడాకారులు వాపోతున్నారు. అసలే జిల్లాకు స్టేడియాలు మంజూరు చేయడం లేదని, గత ప్రభుత్వం మంజూరు చేసిన స్టేడియాలను రద్దు చేయడం క్రీడాలోకానికి తీరని నష్టం కలిగిస్తోందని క్రీడాకారులు వాపోతున్నారు.



కనీస వసతులు లేని రామగిరిలోని క్రీడా వికాసకేంద్రం



నిర్మాణ దశలోనే కల్లూరు కేవీకే స్టేడియం నిర్మాణం

మంజూరు అయినవి వెనక్కు..

జిల్లాకు గత ప్రభుత్వం మంజూరు చేసిన స్టేడియాలను రద్దు చేశారు. వీటిలో అనంతపురం అర్బన్, శింగనమల, రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు ఉన్నాయి. స్టేడియాల రద్దు కావడంతో నిధులు వెనక్కు వెళ్ళిపోయాయి. అసలే జిల్లాలో క్రీడా వసతులు లేవని క్రీడాకారులు ఆందోళన చెందుతున్న క్రమంలో ఇలా మంజూరైన స్టేడియాలను రివర్స్‌లో రద్దు చేయడం గమనార్హం.

జిల్లాకు 19స్టేడియాలు మంజూరు చేసిన టీడీపీ ప్రభుత్వం

గత టీడీపీ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాకు 19స్టేడియాలు మంజూరు చేసింది. ఇందులో అనంతపురం జిల్లాకు సంబంధించి నార్పల, కళ్యాణదుర్గం, రామగిరి ప్రాంతాల్లోని క్రీడా వికాస కేంద్రాల నిర్మాణం గత ప్రభుత్వమే పూర్తి చేసింది. రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, గుంతకల్లు, రాయదుర్గం, తాడిపత్రి, ఉరవకొండ, కల్లూరు ప్రాంతాల్లోని స్టేడియాలకు ఐదేళ్ళుగా ఒక్క ఇటుక కూడా పేర్చలేదు. ఇక ఆత్మకూరు, అనంతపురం, శింగనమల ప్రాంతాలకు మంజూరు చేసిన కేవికేలను రద్దు చేశారు. ఒక్కో స్టేడియానికి రూ.2కోట్ల చొప్పున గత ప్రభుత్వం నిధులు సైతం కేటాయించింది. అయితే కొన్నింటిని రద్దు చేయడంతో ఆ నిధులు వెనక్కి వెళ్ళిపోయాయి.

అనంతకు స్టేడియం లేనట్లేనా..?

ఎన్నో ఏళ్ళుగా జిల్లా కేంద్రంలో స్టేడియం నిర్మాణం చేపట్టాలన్న కల నెరవేరనేలేదు. గత ప్రభుత్వం అనంతపూరం జిల్లా కేంద్రానికి స్టేడియం మంజూరు చేసింది. అయితే స్టేడియం నిర్మాణానికి స్థలం లేదనే కారణంతో మంజూరైన కేవికే వెనక్కు వెళ్ళింది. దీంతో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న క్రీడాకారుల కల, ఆశలపై నీళ్ళు చల్లారు. పెరుగుతున్న నగర జనాభా, క్రీడాకారులకు ఆధునిక సదుపాయాల కల్పన ఏర్పాటు లక్ష్యంతో జిల్లా కేంద్రంలో ఓ భారీ స్టేడి యం నిర్మించాలని గత ప్రభుత్వం భావించినా ఆచరణలోకి తీసుకురావడంలో నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నారు.



అశోక్‌నగర్ డీఎస్‌ఏ ఇండోర్‌స్టేడియం

కేవీకేల నిర్మాణం ఆగిన మాట వాస్తవమే

: షఫీ, డీఎస్‌డీఓ చీఫ్‌కోచ్



జిల్లాకు కేటాయించి మంజూరు చేసిన కీడావికాస కేంద్రాలు నిర్మాణాలు ప్రస్తుతానికి నిలిచిపోయాయి. నిధుల కొరత, స్థల లభ్యతలో ఇబ్బందులు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని స్టేడియాలను ప్రస్తుతానికి నిలిపివేశారు. ఇందులో అనంతపురం, శింగనమల, ఆత్మకూరు పాంతాలకు మంజూరైన స్టేడియాలను రద్దు చేశారు. తదుపరి పూర్తి వివరాలు శాప్ నుంచి రావాల్సి ఉంది.

భర్త ప్రవర్తన మార్చుకోలేదని భార్య ఆత్మహత్య



ఉషారాణి (ఫైల్)

యాడికి, ఏప్రిల్6: మద్యానికి బానిసైన భర్త ప్రవర్తన మార్చుకోలేదని భార్య ఉషారాణి (28) ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సంఘటన శుక్రవారం రాత్రి యాడికి మండలం తూట్రాళ్లపల్లిలో వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. నంద్యాలజిల్లా డోన్ మండలం గుమ్మకొండ గ్రామానికి చెందిన ఉషారాణిని యాడికి మండలం తూట్రాళ్ల పల్లి గ్రామానికి చెందిన గోపీనాథ్‌గౌడ్‌కు ఇచ్చి 8సంవత్సరాల క్రితం వివాహం చేశారు. గోపీనాథ్‌గౌడ్ స్థానికంగా సోలార్‌ప్లాంట్‌లో సెక్యూరిటీగార్డుగా పనిచేసేవాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు హర్షవర్థిని, తేజశ్విని‌లు ఉన్నారు. గోపీనాథ్‌గౌడ్ మద్యానికి బానిసై డ్యూటీకి వెళ్లేవాడు కాదు. దీనిపై భార్యభర్తలు గొడవ పడ్డారు. మనస్తాపంతో ఉషారాణి విషద్రావకం తాగి ఆత్మహత్యకు యత్నించగా చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఉషారాణి మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు విచారణ చేపట్టారు.

ట్యాలీ కోర్సుల్లో ఉచిత శిక్షణ, ఉపాధి

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 6: నిరుద్యోగ యువతీ, యువకులకు ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడపలో ఉచిత శిక్షణ, ఉద్యోగం కల్పిస్తామని ఆ సంస్థ కోఆర్డినేటర్ హరిప్రసాద్ శనివారం ప్రకటించారు. పదో తరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ చదివి 18-26 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు అర్హులన్నారు. 35రోజుల పాటు కడపలో ఉచిత శిక్షణ, భోజనం, వసతి సదుపాయాలు కల్పిస్తామన్నారు. ట్యాలీ, జీఎస్టీ, కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, వర్క్‌ప్లేస్ ఎథిక్స్‌లో ఉత్తమ శిక్షణ ఇస్తామన్నారు. 90004 87423 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

15న మహిళలకు ఉద్యోగమేళా

మహిళా నిరుద్యోగులకు ఈనెల 15న ఉద్యోగమేళా నిర్వహించనున్నారు. కళ్యాణదుర్గంలోని పాత ఆర్డీటీ ఆసుపత్రిలో ఉన్న ఏఎఫ్ ఎకాలజీ సెంటర్‌లో మేళా నిర్వహించనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ మల్లారెడ్డి శనివారం తెలిపారు. కోలార్‌లోని నర్సాపూర్ ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రొడక్షన్ మేనేజర్, టెక్నికల్ ఆపరేటర్‌గా పనిచేయడానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. పదో తరగతి, డిగ్రీ, ఇంటర్, డిప్లమా చదివి 18-26 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మహిళలు అర్హులన్నారు. వివరాలకు సెల్ నంబరు 9513822234ను సంప్రదించాలని కోరారు.

తీరు మారని వలంటీర్లు

ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నా కొందరు వలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగుల్లో మార్పు రావడం లేదు. అధికారులు మాత్రం వారి గురించి విచారించి వేటు వేస్తూనే ఉన్నారు.



వైసీపీ ఎన్నికల ప్రచారంలో ఫీల్డ్ అసిస్టెంట్ బయపురెడ్డి

అనంతపురం, ఏప్రిల్ 6 : ఎన్నికల కమిషన్ హెచ్చరిస్తున్నా కొందరు ఉద్యోగుల్లో మార్పు రావడం లేదు. అనంతపురం జిల్లా కూడేరు మండలం ముద్దలాపురం గ్రామంలో జరిగిన వైసీపీ ఎన్నికల ప్రచారంలో మరుట్ల ఫీల్డ్ అసిస్టెంట్ బయపురెడ్డి పాల్గొన్నారు. శనివారం ముద్దలాపుం గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారానికి ఉరవకొండ వైసీపీ అభ్యర్థి విశ్వేశ్వర రెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ హజరైన ప్రచారంలో మరుట్ల ఫీల్డ్ అసిస్టెంట్ హాజరైయ్యారు.

బొమ్మేపర్తి ఫీల్డ్ అసిస్టెంట్..



ఎమ్మెల్యే పక్కన రమణారెడ్డి

రాప్తాడు : ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గురువారం అయ్యవారిపల్లి, ప్రసన్నాయపల్లి, చిన్మయ్‌నగర్, ఇందిరమ్మ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. అయ్యవారిపల్లి గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో బొమ్మేపర్తి ఫీల్డ్ అసిస్టెంట్ రమణారెడ్డి ఎమ్మెల్యేతో ప్రచారం చేశాడు.

ఆర్టీసీ కండక్టర్ సస్పెన్షన్

ధర్మవరంరూరల్, : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆర్టీసీ కండక్టర్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ండలంలోని సుబ్బరావుపేట గ్రామంలో ఈనెల 4వతేదిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వెంట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆదే గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ వెంకటరమణారెడ్డి, వలంటీర్ జూటూరు కవితలు పాల్గొన్నారు. దీనిపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై ఉన్నతాధికారులు స్పందించారు. కండక్టర్ వెంకటరమణారెడ్డిని సస్పెండ్ చేసినట్లు ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణరావు తెలిపారు. ఆ గ్రామ వలంటీర్ జూటూ రు కవితను కూడా విధులు నుంచి తప్పించినట్లు ఎంపీడీఓ మమతాదేవి తెలిపారు.

ఓటర్ వెరిఫికేషన్‌లో వలంటీర్

కళ్యాణదుర్గం రూరల్: ఓటరు వెరిఫికేషన్‌లో వలంటీర్లు యథేచ్ఛగా పాల్గొంటున్నారు. శనివారం మండల పరిధిలోని బాల వెంకటాపురం గ్రామంలో మహిళా పోలీసుతో కలసి వలంటీర్ ఇంటింటికీ తిరుగుతూ ఓటరు వెరిఫికేషన్ చేయడం చర్చనీయాంశంగా మారింది.



మహిళా పోలీసుతో కలిసి ఓటరు వెరిఫికేషన్‌లో పాల్గొంటున్న వలంటీర్

పనికొచ్చేవారితోనే రాజీనామా !

- అధికార పార్టీకి పావులుగా వలంటీర్లు
- రాజీనామాలు చేయిస్తున్న నాయకులు


బొమ్మనహాళ్, ఏప్రిల్ 6: ఎన్నికల నిబంధనల నేపథ్యంలో అధికార పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో కీలకమైన వలంటీర్లలో తమకు పనికొచ్చేవారితో రాజీనామా చేయిస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు మాత్రం వాళ్లు ఇంకా వలంటీర్లుగానే ఉన్నారని ప్రజలను నమ్మించే యత్నం చేస్తున్నారు. బొమ్మనహాళ్ మండలంలో ఇప్పటికే ఇలాంటి చర్యలు ప్రారంభమయ్యాయి.

సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం

బొమ్మనహాళ్ మండలంలోని 15 సచివాలయాల్లో ప్రతి 50 ఇళ్లకు ఒకరు చొప్పున సుమారు 284 మంది వలంటీర్లు పనిచేస్తున్నారు. వీరి సేవలు నిలిచిపోవడానికి తెలుగుదేశం పార్టీ కారణం అని ప్రజల్ని నమ్మించడానికి సామాజిక మాధ్యమాల్లో ఇప్పటికే తప్పుడు ప్రచారం ప్రారంభించారు. తాజాగా వారితో రాజీనామాలు చేయించి పార్టీ అవసరాలకు వినియోగించుకోవాలనే ఎత్తుగడ వేశారు. ఇందులో బొమ్మనహాళ్ మండల పరిధిలో గోనేహాళ్, ఉద్దేహాళ్ గ్రామ సచివాలయ పరిధిలో దాదాపు 40 మంది వలంటీర్లతో రాజీనామాలు చేయించారు. వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి ప్రచారం ఏ ఊరులో మొదలవుతుందో ఆ గ్రామ వలంటీర్లతో ప్రచారా నికి ముందు రోజే రాజీనామాలు చేయించి ప్రచారంలో పాల్గొనేలా ఒత్తిడి తీసుకొస్తున్నారు.

భవితవ్యంపై భయం భయం..

రాజీనామాలు చేసేందుకు కొందరు వలంటీర్లు ససేమిరా అంటున్నారు. వలంటీరు పోస్టుకు 35 సంవత్సరాలు వయోపరిమితి. ఇప్పుడు రాజీనామా చేస్తే తర్వాత తీసుకునేందుకు సాంకేతిక సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో రాజీనామాలు సమర్పించిన వారికి అధికారపార్టీ నాయకులు రూ. 20 వేలు తాయిలంగా ఇచ్చేందుకు హామీ ఇస్తున్నట్లు తెలిసింది. ఎన్నికల వరకు పార్టీ తరపున ప్రచారం చేయాలని, లబ్ధిదారులను కలిసి ఓట్లు వేయించాలనే షరతులు విధిస్తున్నారు. రాజీనామాలు చేసిన తర్వాత కొందరు వాలంటీర్లు ప్రచారంలో పాల్గొంటున్నారు. మరికొంతమంది నాయకులు ఒత్తిడికి మల్లగుల్లాలు పడుతున్నారు.



సత్యకుమార్‌ను కలిసిన బీవీ



సత్యకుమార్‌ను సన్మానిస్తున్న బీవీ వెంకటరాముడు

అనంతపురం, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): ధర్మవరం నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్‌ను శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీవీ వెంకటరాముడు శనివారం కలిశారు. అనంతపురంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు నివాసంలో ఈ కలయిక జరిగింది. ఈ సందర్భంగా సత్యకుమార్‌కు పూల బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు. శ్రీసత్యసాయి జిల్లా రాజకీయాలపై కాసేపు చర్చించారు. అనంతరం బీవీ వెంకటరాముడు మీడియాతో మాట్లాడుతూ... ధర్మవరం నియోజకవర్గంలో సత్యకుమార్ విజయం ఖాయమన్నారు. వైసీపీ అరాచక పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. హిందూపురం పార్లమెంటు నియోజకవర్గంలో అన్ని అసెంబ్లీ స్థానాలను కూటమి గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

వలంటీరు, అంగన్‌వాడీ వర్కర్‌పై వేటు

అనంతపురం టౌన్, ఏప్రిల్ 6: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వలంటీరు, ఒక అంగన్‌వాడీ వర్కర్‌పై కలెక్టరు కన్నెర్రజేశారు. శింగనమల నియోజకవర్గం ఇల్లూరు వలంటీరు పీ, రమేష్‌తోపాటు తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండలం రాయలచెరువు అంగన్‌వాడీ వర్కర్ అనసూయను విధుల నుంచి తొలగించినట్లు కలెక్టరు వినోద్‌కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు 53మంది వలంటీర్లు, 10మంది రేషన్ డీలర్లు 16మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఇద్దరు రెగ్యులర్ ఉద్యోగులపై కోడ్ ఉల్లంఘనల నేపథ్యంలో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ఎవరు ఉల్లంఘించినా ఉపేక్షించేది లేదని కలెక్టరు హెచ్చరించారు.

9నుంచి కసాపురంలో ఉగాది ఉత్సవాలు



గుంతకల్లు టౌన్, ఏప్రిల్6: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో ఈ నెల 9నుంచి ఉగాది, శ్రీరామనవమి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ భ్రమరాజి శనివారం తెలిపారు. 9వ తేదీన వేకువజామున స్వామి వారి మూలవిరాట్టుకు మహాభిషేకం, స్వర్ణవజ్రకవచ అలంకరణ చేసి పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు ఆలయ అవరణంలో పంచాంగ శ్రవణమ, సాయంత్రం 6గంటలకు గరుడ వాహనంపై శ్రీసీతారామ లక్ష్మణ సహిత అంజనేయ స్వామి గ్రామోత్సవం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. 10తేదీ సాయంత్రం 4గంటలకు రథాంగ హోమం, సంప్రోక్షణ, బలహరణ, శ్రీసీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి వార్లను రథోత్సవంలో కొలువు దీర్చి రథోత్సవాన్ని నిర్వహిస్తారు, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, 11వ తేదీ రాత్రి 7.15గంటలకు లంకాదహనోత్సవం కార్యక్రమం, అనంతరం సాంస్కృతిక కార్యక్రమం, 17వ తేదీ ఉదయం 9.35గంటలకు సీతారామచంద్రస్వామి తిరుకల్యాణోత్సవాన్ని అత్యంత వైభోవతంగా నిర్వహిస్తారు. సాయంత్రం గజవాహనంపై శ్రీసీతారామ లక్ష్మణ సహిత అంజనేయస్వామి వార్ల గ్రామోత్సవం, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈఓ తెలిపారు.

ఐక్యవేదిక జిల్లా కార్యవర్గం ఎంపిక



గోపీకృష్ణ



ఈరాలప్ప

అనంతపురం విద్య, ఏప్రిల్ 6 : ఏపీ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక జిల్లా కొత్త కార్యవర్గాన్ని ఆ సంఘం రాష్ట్రకో చైర్మన్ కరణం హరికృష్ణ ప్రకటించారు. శనివారం ఉపాధ్యాయభవన్‌లో జిల్లా కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఆ సంఘం జిల్లా చైర్మన్‌గా గోపీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈరాలప్ప, కార్యనిర్వాహణ కార్యదర్శిగా ప్రభాకర్, కోశాధికారిగా సాంబశివమ్మను, ఇతర సభ్యులుగా జాషువా, శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, రామునాయక్, వెంకటేష్, మహేశ్వర్, జయరాం, శివమూర్తి, శ్రీరాములు, రవీంద్రనాయక్, నాగరాజు, వేణుఓపాల్, జయ రాం నాయక్, ఫక్రుద్దీన్, లక్ష్మీనారాయణ, ఈశ్వరయ్యను, రాజు నాయక్, లక్ష్మీనాయాణను ఎంపిక చేసినట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ.. ఉద్యోగ,ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్ల సమస్యల పోరాటానికి ఐక్యవేదిక ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.

అమిగోస్ జరిమానాలపై ఆగ్రహం

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 6: జిల్లాలో ఖనిజ సంపద తవ్వకాలు, రవాణాకు ప్రైవేటు సంస్థ అమిగోస్ మినరల్స్ పెత్తనంపై నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా కాంట్రాక్ట్ తీసుకున్నామనే ఉద్దేశంతో ప్రైవేటు సంస్థ అమిగోస్ మినరల్స్ జిల్లాలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి దాడులు, జరిమానాలు విధించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులు శనివారం హెచ్చెల్సీ కాలనీలోని జిల్లా భూగర్భ గనుల శాఖ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితుడు రాజేష్ మాట్లాడుతూ ఆత్మకూరు, బుక్కరాయసముద్రం మండలం కేకే అగ్రహారం, కూడేరు, రాప్తాడు ప్రాంతాల్లో ప్రైవేటు అమిగోస్ మినరల్స్ సంస్థ సరఫరాదారులు నుంచి జరిమానా విధించడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం వసూలు చేయాల్సిన పన్నులు, జరిమానాలు ప్రైవేటు సంస్థకు బాధ్యత ఎవరిచ్చారని నిలదీశారు. ప్రైవేటు సంస్థకు వత్తాసుపలుకుతున్న మైన్స్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదాయాన్ని అమిగోస్ మినరల్స్ ప్రైవేటు సంస్థ బహిరంగంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి దోచుకుంటోందన్నారు. అయితే అమిగోస్ మినరల్ ప్రైవేటు సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఖనిజ తవ్వకాలు, రవాణా బాధ్యత, సీనరేజ్ వసూలు కాంట్రాక్ట్ ఇచ్చినందునే చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వసూలు చేస్తున్నారని భూగర్భగనుల శాఖ జిల్లా డీడీ నాగయ్య ఈ మేరకు వివరణ ఇచ్చారు. రవాణా సరఫరా బాధితులు తదితరులు పాల్గొన్నారు.



మైన్స్ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న బాధితులు

చీనీ కాయలు టన్ను రూ.31వేలు

అనంతపురంరూరల్, ఏప్రిల్6: అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లో శనివారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.31వేలు, కనిష్ఠంగా రూ.14వేలు, సరాసరి రూ.20వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. మార్కెట్‌కు మొత్తంగా 538టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు. ఎండల కారణంగా కాయలకు డిమాండ్ పెరుగుతోందని రైతులు పేర్కొన్నారు.

కందికుంట ముమ్మర ప్రచారం



పెన్నబడవాండ్లపల్లిలో ప్రచారం చేస్తున్న కందికుంట

కదిరి, ఏప్రిల్ 6: తలుపుల మండలంలోని పెన్నబండవాండ్లపల్లి, గుడాలగొంది, ఓటీఆర్ తండా, ఓటీఆర్ కొత్తపల్లి, పులిగొండ్లవారిపల్లి తదితర గ్రామాల్లో శనివారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా సూపర్‌సిక్స్ పథకాల గురించి తెలియజేశారు. ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి గ్రామంలోనూ మహిళలు ఆయనకు హారతుల్పి ఘన స్వాగతం పలికారు. యువత గజమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు



టీడీపీలోకి చేరిన బూరుగుపల్లి వాసులతో కందికుంట

కదిరిఅర్బన్: మండలంలోని బూరుగుపల్లి పంచాయతీకి చెందిన పలువురు వైసీపీ నాయకులు శనివారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని టీడీపీ అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ నివాసంలో వారు పార్టీలోకి చేరారు. కందికుంట వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరినవారిలో వెంకటశివ, శ్రీనివాసులు, శ్రీరాములు, రంగారెడ్డి, రామమోహన్, సీ.మోహన్, భరత్, నరసింహులు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజు, రాములు, శ్రీనివాసులు, భార్గవ్, గంగులప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కె. బ్రాహ్మణపల్లి పంచాయతీలోని గ్రామాలనుంచి 70కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. కందికుంట వెంకటప్రసాద్ ఆ గ్రామానికి వెళ్లగా.. ఆయన సమక్షంలో వారందరూ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కందికుంట కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకుడు చిన్ననాయుడు , కార్యకర్తలు పాల్గొన్నారు.

మరికొమ్మదిన్నె మాజీ సర్పంచ్ చేరిక..

నంబులపూలకుంట: మండలంలోని మరికొమ్మదిన్నె గ్రామ మాజీ సర్పంచ్ హనుమంతరెడ్డి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కదిరిలోని కందికుంట నివాసంలో ఆయన పార్టీలోకి చేరారు. కందికుంట కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరినవారిలో ముస్తఫా, లక్ష్మీనర్సు, వెంకటప్ప, మునలయ్య తదితరులు ఉన్నారు.

రేషన్‌బియ్యం పట్టివేత



పట్టుబడిన బియ్యాన్ని చూపుతున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది

ధర్మవరం రూరల్, ఏప్రిల్ 6: మండలంలోని బడన్నపల్లి వద్ద రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు శనివారం పట్టుకున్నారు. అలాగే అందులోని 12క్వింటాళ్ల 50 కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ నరేంద్ర తెలిపారు. ధర్మవరం పట్టణానికి చెందిన మహ్మద్‌హుస్సేన్ తన వాహనంలో రేషన్‌బియ్యాన్ని అక్రమంగా వేరు ప్రాంతానికి తరలిస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందని, వెంటనే దాడులు చేసి బడన్నపల్లి వద్ద ఆ వాహనాన్ని పట్టుకున్నామని చెప్పారు. ఆ వాహనంలోని 26ప్యాకెట్లలో ఉన్న 12క్వింటాళ్ల 50కేజీల రేషన్‌బియ్యాన్ని గుర్తించి వెంటనే స్వాధీనం చేసుకున్నామన్నారు. మహ్మద్‌హుస్సేన్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు. రేషన్‌బియ్యాన్ని సివిల్ సప్లయ్ డీటీ లక్ష్మీదేవికి అప్పగించామన్నారు. దాడుల్లో పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్: అక్రమంగా తరలిస్తున్న 29 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. ధర్మవరం నుంచి టాటాసుమోలో షేక్ ఇమాం 22 క్వింటాళ్లు, ఆటో డ్రైవర్ 7 క్వింటాళ్లు ధర్మవరం నుంచి కర్ణాటకకు తరలిస్తున్నారని సమాచారం అందడంతో విజిలెన్స్ సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ ఫణీంద్రరెడ్డి, సీఐ ప్రభావతి, కియ పరిశ్రమ వద్దకు చేరుకుని వాహనాన్ని పట్టుకున్నారు. అందులో తనిఖీ చేయగా 29 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని పెనుకొండ తహసీల్దార్‌కు అప్పగించినట్లు వారు తెలిపారు.

9 నుంచి మచ్చాలమ్మకు ప్రత్యేక పూజలు



మచ్చాలమ్మ మూలవిరాట్

నల్లచెరువు, ఏప్రిల్ 6: మండలంలోని దేవరింటిపల్లి గ్రామంలో వెలసిన మచ్చాలమ్మ కాళిమాత ఆలయంలో 9, 10వ తేదీల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తేదీ ఉదయం 9గంటల నుంచి అమ్మవారికి పంచామృతాభిషేకం, పాలాభిషేకం, అర్చన, కుంకుమార్చన, మంత్రపుష్పం, మహామంగళహారతి, తీర్థప్రసాదాల వితరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సాయంత్రం 6నుంచి జ్యోతుల ఉత్సవం నిర్వహిస్తారన్నారు. రాత్రి 8గంటలకు భజన ఉంటుందన్నారు. 10వ తేదీ తెల్లవారుజామునుంచి అమ్మవారిని శాంతిపచేయుటకు బలిహరణ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు పెద్దఎత్తున తరలిరానున్నట్లు చెప్పారు.

పాలపాటిదిన్నెలో ప్రత్యేక పూజలు



ప్రత్యేకాలంకరణలో ఆంజనేయస్వామి

నల్లచెరువు, ఏప్రిల్ 6: మండలంలోని పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఉదయమే అర్చకులు స్వామి మూలవిరాట్‌కు పలు అభిషేకాలు చేశారు. అనంతరం ప్రత్యేక అలంకరణలు గావించి అర్చనలు, విశేష పూజలు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొని తీర్చుకున్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

'అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదు '

పుట్టపర్తి రూరల్, ఏప్రిల్ 6: ప్రస్తుతం ఎండలు మండుతున్నాయని, కనుక ఎవరూ అత్యావసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని జిల్లా ఎన్‌సీబీ, ఆర్‌బీఎస్కే ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ నివేదిత సూచించారు. మండలంలోని జగరాజుపల్లి కస్తూరిబా పాఠశాలలో శనివారం ఆమె విద్యార్థులకు రక్తహీనత, వడదెబ్బ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రక్తహీనత వలన కలిగే ఇబ్బందులను తెలియజేశారు. పౌష్టికాహారం తీసుకుంటూ.. ఐరన్‌మాత్రలు వాడితే రక్తహీనతను నివారించవచ్చన్నారు. ఇక వేసవిలో వడదెబ్బ తగులకుండా తీసుకోవాల్సిన జా గ్రత్తలు తెలిపారు. వీలైనంతవరకు ప్రయాణాలు, పనులు ఉదయం 10 గంటలలోపే పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. లేదా మధ్యాహ్నం 3గంటల తర్వాత ఉండేలా చూసుకోవాలన్నారు. మిగతా సమయంలో ఎండలు మండుతుంటాయని, ఎవరూ ఇళ్లలోంచి బయటికి రాకపోవడం మంచిదని తెలిపా రు. కాటన్ దుస్తులు ధరించాలన్నారు. తప్పనిస్థితిలో బయటికి వెళ్లాల్సి వస్తే.. గొడుగు, నీరు వెంట తీ సుకెళ్లాలని సూచించారు. తరచూ పళ్లరసాలు, కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్ లాంటివి తాగుతూ ఉండాలని తెలిపారు. ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లాలని అన్నారు. అలాగే పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థినులకు ఆమె వివరించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నగేష్, సూపర్వైజర్లు వెంకటరమణ,చంద్రకళ, ఎంఎల్‌హెచ్‌పీ అపర్ణ, హెల్త్‌ఎడ్యుకేటర్లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

వచ్చేది కూటమి ప్రభుత్వమే

● ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర



వృద్ధురాలికి కరపత్రం ఇస్తున్న పల్లె సింధూరా రెడ్డి

కొత్తచెరువు, ఏప్రిల్ 6: వచ్చేది టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వమేనని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని తిరుమలదేవరపల్లి, కనిశెట్టిపల్లి, మైలేపల్లి గ్రామాల్లో శనివారం ఆమె భర్త పల్లె వెంకటకృష్ణకిశోర్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా చేపట్టారు. ఆయా గ్రామాల ప్రజలు హారతులుపట్టి పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటింటా తిరుగుతూ మినీమేనిఫెస్టో పథకాల గురించి వివరించారు. వచ్చేది కూటమి ప్రభుత్వమేనని, చంద్రబాబు సీఎం కాగానే మినీమేనిఫెస్టోలో పథకాలన్నింటినీ వెంటనే అమలు చేస్తారని తెలిపారు. ఎన్నికలలో తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని, నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మహిళలకు జీవనోపాధికి గార్మెంట్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆమె ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యకుమార్‌యాదవ్

● కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్

ధర్మవరం, ఏప్రిల్ 6: రాష్ట్రంలో ఐదేళ్లుగా అరాచక పాలన సాగుతోందని కూటమి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పార్టీ కార్యాలయం ఎదుట ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలనకు మోదీప్రభుత్వం అనేక వినూత్న పథకాలు చేపట్టిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై కూడా మోదీ ప్రత్యేక దృష్టిసారించారన్నారు. రైతుల కోసం గత ప్రభుత్వంలో టీడీపీ, బీజేపీలు కలిసి 90శాతం సబ్సిడీతో రైతులకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చేవారని, జగన్ అధికారంలోకి రాగానే ఏ ఒక్క రైతుకైనా సాయం చేశారా అంటూ ప్రశ్నించారు. యువతకు జాబ్‌క్యాలెండర్ పేరుతో నిండా మోసం చేశారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలకు కూడా ఎన్నో హామీలిచ్చి చివరికి మొండి చేయి చూపారని దుయ్యబట్టారు. జగన్ అరాచకాలు అన్నీ ఇన్నీ కావన్నారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. అవినీతి పరులంతా త్వరలోనే జైలుకెళ్లడం ఖాయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ధర్మవరాన్ని అన్ని వైపులా అభివృద్ధి చేయడానికే తాను వచ్చానన్నారు. ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో కదిరిమాజీ ఎమ్మెల్యే పార్థసారధి, బీజేపీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు జీఎంశేఖర్, శ్రీనివాసులు, నాయకులు అంబటిసతీశ్‌కుమార్, గుండాపుల్లయ్య, జింకాచంద్రశేఖర్, సాకే ఓబులేశు, గోపాల్‌రెడ్డి, భక్తవత్సలం పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం



నల్లమాడలో సూపర్ సిక్స్‌పై ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 6: మండలకేంద్రంతో పాటు మండలంలోని కొండకమర్ల పంచాయతీలో గల నవాబుకోట, నాయనకోట వీరప్పగారిపల్లి తదితర గ్రామాల్లో శనివారం టీడీపీ నాయకులు సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటా తిరిగి ప్రజలకు కరపత్రాలు అందజేస్తూ.. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ పథకాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, జాకీర్, సురేష్, ఆర్ఫీఖాన్, శ్రీనివాసులు, షబ్బీర్, మస్తానమ్మ, అబ్బు, తోఫిక్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: మండలకేంద్రంలో టీడీపీ నాయకురాలు తోట సరోజమ్మ ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం చేశారు. మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు. ఆమె వెంట నాయకులు చంద్రప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లమాడ: మండలకేంద్రంలోని పాతబజారు, ఎస్సీకాలనీలో టీడీపీ నాయకులు సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ తిరిగి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి పథకాల ప్రయోజనాల గురించి వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి, పల్లె సింధూరారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శివశంకర్, నాయకులు బుట్టి నాగభూషణనాయుడు, పాపారాయుడు, శంకర్, మైలే హరినాథ్, మైలే రమేష్, మగ్గం శంకర్, మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు

తెలుగుదేశంతోనే బీసీల అభ్యున్నతి

● జయహో బీసీ సదస్సులో వక్తలు



కదిరిలో ఐక్యతను చాటుతున్న బీసీ నాయకులు

కదిరిఅర్బన్, ఏప్రిల్ 6: టీడీపీతోనే బీసీల అభ్యున్నతి సాధ్యమని పలువురు బీసీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని చౌడేశ్వరీదేవి ఆలయంలో శనివారం జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. టీడీపీకి బీసీలు పట్టుకొమ్మలన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలకు తగిన గుర్తింపు ఇస్తోందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన తరువాత బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తామని చంద్రబాబు చెప్పడం హర్షణీయమన్నారు. గత టీడీపీ పాలనలో చంద్రబాబు బీసీలకు స్వయం ఉపాధి రుణాలు, చేతివృత్తుల వారికి ఆదరణ పథకం కింద రాయితీతో పరికరాలు అందిచారని గుర్తు చేశారు. అదే సీఎం జగన్ బీసీలపై కక్షతోనే బీసీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించారని వాపోయారు. అలాగే బీసీల కోసం యేడాదికి రూ.75వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. వైసీపీ పాలనలో బీసీలే ఎక్కువగా నష్టపోయారన్నారు. జగన్ చేసిన అక్రమాలపై వైసీపీలోని బీసీ నేతలు ఆలోచించాలన్నారు. బీసీలు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలన్నారు. బీసీలందరూ ఒకతాటిపైకి వచ్చి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధనాలు ప్రజల్లోకి తీసుకెళ్లి, ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డైమండ్ ఇర్ఫాన్, పవన్‌కుమార్ రెడ్డి, అహమ్మద్‌అలీ, మనోహర్ నాయుడు, బాహద్దీన్, నాగప్ప, రామమోహన్, కుటాగుళ్ల శంకర్, గంగరాజు, బండల నాయుడు, శ్రీరాములు, వీరభద్రం రమణ, సోంపాళ్యం నాగభూషణ, గంగులప్ప, పీట్ల రమణమ్మ, సుధాకర్, భాస్కర్, సావితమ్మ తదితరులు పాల్గొన్నారు.

'కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేద్దాం'

నల్లమాడ: మండలంలోని ఎర్రవంకపల్లిలో టీడీపీ సీనియర్ నాయకుడు అన్నం లక్ష్మీనారాయణ నివాసంలో బీసీల ఐక్యత సమావేశం జరిగింది. ఇందుకు మండల కన్వీనర్ మైలే శివశంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు బీసీలు మాట్లాడుతూ బీసీలందరూ ఐక్యతగా ఉండి కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా పల్లె సింధూరారెడ్డిని, ఎంపీగా బీకే పార్థసారథిని గెలిపించుకుందామన్నారు. చంద్రబాబు సీఎం అయితే బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తారని తెలిపారు. బీసీలపై అక్రమకేసులు పెట్టిన వేధించిన వైసీపీకి తగిన గుణపాఠం చెబుదామని అన్నారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, రాజారెడ్డి, వెంకటరమణనాయుడు, ప్రసాద్‌రెడ్డి, కులశేఖర్‌నాయుడు, సలాంఖాన్, రమణారెడ్డి, వెంకటశివయ్య, సూర్యనారాయణ, శ్రీరాములు, శివయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్తీక్‌పై దాడి.. ఎనిమిది మందిపై కేసు

- సబ్ కలెక్టర్ ఎదుట వైసీపీ యువజన నాయకుడి బైండోవర్
- హత్యకు యత్నించినా చిన్నకేసుతో సరిపెట్టారు: బాధితుడు

హిందూపురం, ఏప్రిల్ 6: వైసీపీ ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్ ఆ పార్టీ పదవికి రాజీనామా చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ వైసీపీ నాయకుడు కార్తీక్ శుక్రవారం రాత్రి టపాసులు పేల్చి మద్దతు తెలిపాడు. ఇది జీర్ణించుకోలేని వైసీపీ యువజన జిల్లా అధ్యక్షుడు వాల్మీకి లోకేష్‌తోపాటు అమర్నాథ్‌రెడ్డి, హోటల్ సుధీర్, సాయికిరణ్‌గౌడ్, షేక్షా, హరేంద్రనాథ్, మధుసూదన్ భాస్కర్, తిరుమలేష్ వీడీ రోడ్డులో ఉన్న కార్తీక్‌వద్దకు వెళ్లి టపాసులు ఎందుకు కాల్చావని విచక్షణా రహితంగా దాడిచేశారు. తీవ్రంగా గాయపడిన కార్తీక్‌ను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్నారని ఆయన ఫిర్యాదు మేరకు తొమ్మిది మందిపై 324, 506 సెక్షన్‌ల కింద కేసు నమోదుచేసినట్లు టూటౌన్ సీఐ రియాజ్‌అహ్మద్ తెలిపారు. అయితే వీరిని తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశామన్నారు. ఇదిలా ఉంటే తొమ్మిది మంది నన్ను చంపడానికి ప్రయత్నించినా మామూలుకేసు నమోదుచేసి చేతులు దులుపుకున్నారని బాధితుడు కార్తీక్ విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేశాడు. నాపై హత్యాయత్నం చేసినా ఇంత చిన్న కేసు పెట్టడం సబబు కాదన్నారు. గాయపడిన కార్తీక్‌ను టీడీపీ నాయకులు కౌన్సిలర్ రాఘవేంద్ర, నాగరాజు, మంజునాథ్, చైతన్య పరామర్శించారు.

ప్రమాదాలు జరిగితేగాని పట్టించుకోరా?

- పాఠశాలలో శిథిల భవనాలను కూల్చేదెన్నడు?
- అధికారులను ప్రశ్నిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

గాండ్లపెంట, ఏప్రిల్ 6: మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాత తరగతి గదులు పూర్తి శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఏదేని ప్రమాదాలు జరిగితే కానీ, పట్టించుకోరా అని సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ పాఠశాలలో చాలా ఏళ్ల క్రితం నిర్మించిన ఈ తరగతి గదులు శిథిలావస్థకు చేరాయి. దీంతో కొన్నేళ్ల క్రితం వాటిని అలాగే వదిలేసి ఆ పక్కనే నూతన గదులను నిర్మించారు. అయితే విద్యార్థులు విశ్రాంతి, భోజనం సమయంలో ఆడుకుంటూ ఆ శిథిలమైన గదుల్లోకి వెళ్తుంటారు. ఈ గదులు పైకప్పు పూర్తిగా పెచ్చులూడి కూలడానికి సిద్ధంగా ఉన్నా యి. గతంలో ఒక గది గోడ కూలడంతో విద్యార్థి గాయపడిన విషయం తెలిసిందే. అప్పట్లో ప్రధానోపాధ్యాయులు ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లారు. అయితే వీటిని కూల్చే పని ఇంతవరకు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఈభవనాలను కూల్చాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.





పూర్తి శిథిలావస్థలో ఉన్న తరగతి గదులు

గడ్డివామి, కొబ్బరి చెట్లు దగ్ధం

నంబులపూలకుంట, ఏప్రిల్ 6: మండలంలోని బత్తినగారిపల్లిలో శనివారం గడ్డివామి, పచ్చని చెట్లు అగ్నికి ఆహుతయాయి. దీంతో రూ. రెండులక్షలకు పైగా నష్టం జరిగింది. బాధిత రైతులు రామమోహన్‌రెడ్డి, మల్లిరెడ్డి, జయచంద్రారెడ్డి తెలిపిన మేరకు వి వరాలిలా ఉన్నాయి. బీడు భూములకు కొందరు ఆకతాయిలు నిప్పు పెటారు. అయితే నిప్పురవ్వలు ఎగరడంతో సమీపంలోని తోటలోని చెట్లు, గడ్డిమామి దగ్ధమయ్యాయి. రామోహన్‌రెడ్డికి చెందిన మూడు ట్రాక్టర్లు వేరుశనగ పొట్టు కాలి బూడిదైంది. దీంతో రూ.60వేలు నష్టం జరిగింది. మల్లిరెడ్డికి చెందిన 20 కొబ్బరి చెట్లు కాలిపోయాయి. ఇక జయచంద్రారెడ్డికి చెందిన మామిడి తోటలో డ్రిప్ పరికరాలు కాలిబూడిదయ్యాయి. మధ్యాహ్న సమయంలో ఒకసారిగి మం టలు వ్యాపించడంతో ఆదుపుచేయలేకపోయామని, దీంతో అన్నీ కాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని వా రు వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

కదిరిఅర్బన్, ఏప్రిల్ 6: మండలంలోని కౌలేపల్లి వద్ద శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. కౌలేపల్లి వద్ద అపస్మారక స్థితిలో ఓవ్యక్తి పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి పోలీసులు వెళ్లి పరిశీలించగా అతను అప్పటికే మృతి చెందారు. మృతుడి వేషధారణను బట్టి యాచకుడిగా అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆరో రోజూ మూల్యాంకనం

కొత్తచెరువు, ఏప్రిల్ 6: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నతపాఠశాలలో పదో తరగతి మూల్యాంకనాన్ని ఉపాధ్యాయులు శనివారం 6వ రోజూ చేపట్టారు. ఈ క్రమంలో 24,120 జవాబు పత్రాలకు ఉపాధ్యాయులు మూల్యాంకనం చేపట్టారని డీఈఓ మీనాక్షి తెలిపారు.

ఇంటి వద్దకే ఓటుపై అవగాహన

బత్తలపల్లి, ఏప్రిల్ 6: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం బత్తలపల్లి, తాడిమర్రి మండలాల సెక్టార్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, బీఎల్వోలకు ఆర్డీఓ శివవెంకటరామిరెడ్డి ఇంటి వద్దకే ఓటుపై అవగాహన కల్పించారు. సార్వత్రిక ఎన్నికలలో 85 ఏళ్ల వయసు పైబడిన వారికి, 40శాతం పైగా అంగవైకల్యం ఉండి నడవలేని స్థితిలో ఉన్నవారికి ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం కల్పిస్తామన్నారు. అలాంటి వారు ఎవరైనా ఉంటే గుర్తించి ఫారం 12డీలో దరఖాస్తు చేయించాలన్నారు. దరఖాస్తుతో పాటు ఓటరు కార్డు,ఆధార్ కార్డు,సదరన్ సర్టిఫికెట్ జతపరిచేలా చూడలన్నారు. అవకాశాన్ని నడవలేని వారు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలియజేశారు. తహసీల్దార్ శివశంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని భవననిర్మాణ కార్మికుడికి తీవ్రగాయాలు

ధర్మవరం, ఏప్రిల్ 6: ట్రాక్టర్ ఢీకొనడంతో భవననిర్మాణ కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని గూడ్‌షెడ్‌కొట్టాలకు చెందిన లింగమయ్య భవన నిర్మాణ కార్మికుడు . అయితే ప్రతిరోజు లాగే తన ఇంటి వద్ద నుంచి బైక్‌లో తుంపర్తి కాలనీలో ఇంటినిర్మాణం పనులకు బయలుదేరాడు. కాగా మార్గమధ్యలోని పుట్టపర్తి రహదారిలో అరిగెల పోతన్న రైస్‌మిల్లు వద్ద ట్రాక్టర్ ఢీకొంది. ప్రమాదంలో లింగమయ్య తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు ఆయన్ను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం కుటుంబసభ్యులు మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. పో లీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

వలంటీర్లు రాజీనామా

నల్లమాడ, ఏప్రిల్ 6: మండల వ్యాప్తంగా శనివారం 148మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ మహమ్మద్‌దౌలా తెలిపారు. రాజీనామా లేఖలను ఆయా పంచాయతీ సచివాలయాల్లో కార్యదర్శులకు సమర్పించారన్నారు.

నంబులపూలకుంట : మండలంలోని వెలిచెలమల పంచాయతీకి చెందిన 8మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చి ఎంపీడీఓ ఆదినారాయణకు రాజీనామా పత్రాలను అందించారు.

రూ.92 వేలు స్వాధీనం

ధర్మవరం, ఏప్రిల్ 6: ఎలాంటి బిల్లులు లేకుండా నగదును తీసుకెళ్తున్న ఓ వ్యక్తి నుంచి రూ.92వేలు స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం, ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారి లోకన్న తెలిపారు. పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్‌లో శనివారం తాము సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టామని, ఇందులో కేశవనగర్‌కు చెందిన వేణుగోపాల్ వద్ద ఎటువంటి బిల్లులు లేకుండా రూ.92వేలు లభ్యమయ్యాయని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఇంత డబ్బు తరలించకూడదన్నారు. కనుక ఆ నగదును స్వాధీనం చేసుకున్నట్లు వారు చెప్పారు.

వైసీపీ మాయమాటలకు మోసపోవద్దు: సవిత



గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తున్న సవిత

గోరంట్ల, ఏప్రిల్ 6: జగన్మోహన్‌రెడ్డి చెప్పే మాయమాటలు నమ్మి మరో సారి మోసపోతే ఓటు వేసిన ఫ్యాన్‌కే ఉరివేసుకునే పరిస్థితి వస్తుందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత హెచ్చరించారు. మండలంలోని తాటిమేకలపల్లి, వాన వోలుతండా, ఉత్తరాయణతండా, ఉగ్రహారంపల్లి, పెట్లగుంటపల్లి తండాలో ఆమె శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికెళ్లి సూపర్ సిక్స్ పథకాలగురించి ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రతి గ్రామంలో మహిళలు హారతులించి సవితకు మద్దతు పలికారు. తాటిమే కలపల్లిలో వైసీపీ సానుభూతి పరులైన పది కుటుంబాలు టీడీపీలో చేరగా, సవిత కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గోరంట్లలోని పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులతో మండలస్థాయి సమావేశం నిర్వ హించారు. ఆమెతోపాటు మండల కన్వీనర్ సోముశేఖర్, నిమ్మల చంద్రశేఖర్, అశ్వర్థరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సుబ్రమణ్యం, నిమ్మల శ్రీధర్, కిషోరరాయల్, ఆదినా రాయణ, రాఘవనాయుడు, వేణు, జయరాం, రామమోహన్, వెంకటేష్, వాల్మీకి సోము పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

● ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్



ఓటు అభ్యర్థిస్తున్న సునీల్‌కుమార్

మడకశిరటౌన్, ఏప్రిల్ 6: టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో నెలకొన్న ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. అమరాపురం మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. హలుకూరు, చిట్నడుకు, కాచికుంటతోపాటు పలు గ్రామాల్లో పర్య టించి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్నతోపాటు ఆమండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు.

టీడీపీ గెలుపే లక్ష్యం: నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సునీల్‌కుమార్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్నతో కలిసి టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలం అని అందరూ కలిసికట్టుగా పనిచేసి వైసీ పీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మడకశిర నియోజకవర్గం అభివృద్ధితో పాటు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అక్రమాలు, అవినీతి పాలన గురించి వివరించాలన్నారు.

వెండి కవచ ద్వారం ఆవిష్కరణ

హిందూపురం అర్బన్, ఏప్రిల్ 6: పట్టణ పరిధిలోని పేట వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వెండి కవచ ద్వారాన్ని శని వారం ఆవిష్కరించారు. దాత ప్రమోద్ నాథ్ కుటుంబ సభ్యులు 25 కేజీల వెండి కవచాన్ని చేయించారు. శనివారం తెల్ల వారు జాము నుంచే ఆలయంలో మూల విరాట్‌కు వివిధ అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. మూలవిరా ట్‌ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాలతో ప్రాకారోత్సవం నిర్వహించారు. గోవింద నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో ఈఓ నరసిం హమూర్తి, కమిటీ మెంబర్లు రామ్మూర్తి, విజయ్, భారతి, నారాయణస్వామి, హనుమంతు, సుంకు మురళికృష్ణ పాల్గొన్నారు.



అలంకరణలో స్వామివారు

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పెనుకొండ, ఏప్రిల్ 6: పట్టణంలోని భోగస ముద్రం చెరువు వద్ద వెలసిన దక్షిణముఖ ఆంజనే యస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం అర్చకులు విశ్వనాథ్ ఆధ్వర్యంలో ప్రత్యే కంగా అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు.



పూజలందుకుంటున్న స్వామివారు

దేశ భద్రత కోసం బీజేపీని గెలిపించండి



సభలో మాట్లాడుతున్న ఎన్‌డీఏ అభ్యర్థి గోవిందకారజోళ

పావగడ, ఏప్రిల్ 6: దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నా, ప్రజలు సుభిక్షంగా జీవించాలన్నా బీజేపీ గెలుపు అవసరం అని, మోదీ ప్రధాని కావడం అంతే ముఖ్యమని చిత్రదుర్గం పార్లమెంటు అభ్యర్థి గోవిందకారజోళ అన్నారు. శనివారం ఎస్ఎస్‌కే రంగ మందిరంలో నిర్వహించిన బీజేపీ, జేడీఎస్ కార్యకర్తల సభలో, ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. బీజేపీ అధికార హయాంలో రైతు సంక్షేమం కోసం ఎన్నో సేవలు అందించారని, ఈనెల 26న జరిగే పార్ల మెంటు ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఎగువ భద్ర నీటిని పావగడ రైతులకు అందించి రుణం తీర్చుకొంటానని అన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినం



పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

గోరంట్ల, ఏప్రిల్ 6: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ 44వ ఆవి ర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు పార్టీ పతా కాన్ని ఎగురవేసి, సంబరాలు చేసుకున్నారు. కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ముంతాజమ్మ, నాగరాజుయాదవ్, వెంకటాచలం, బాలు, లక్ష్మీపతి, ఆంజనేయు లు, లక్ష్మీనర్సు, షబ్బీర్, నరేష్, నరసింహులు, శ్రీనివాసులు, అరుణ్ పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా మండల సమావేశం

రొళ్ల, ఏప్రిల్ 6: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కవిత అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. సమావే శానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. అధికారులు ఎన్ని కల నియమావళిపై చర్చలు నిర్వహించారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని ఎంపీపీ కవిత తెలియజేశారు. వెంటనే అధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఎంపీడీఓ ప్రసాద్, వైస్ ఎంపీపీ రత్నమ్మ, నాగరాజు, సర్పంచు ప్రకాష్, చినరం గప్ప, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలయ్యకు ఘన స్వాగతం

● అభ్యర్థి ప్రకటన తరువాత తొలిసారి పురానికి రాక
● సూగూరు ఆలయంలో ప్రత్యేక పూజలు

హిందూపురం, ఏప్రిల్ 6: హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తరువాత మొదటి సారి బాలకృష్ణ శని వారం హిందూపురానికి విచ్చే శారు. సాయంత్రం బెంగళూరు నుంచి తూముకుంట చెక్‌పోస్టు మీదుగా హిందూపురానికి రా గా, రాష్ట్ర సరిహద్దు నుంచి టీడీపీ నాయకులు అడుగడుగు నా నీరాజనం పట్టారు. సాయం త్రం 5 గంటలకు సూగూరు ఆంజనేయస్వామి ఆలయం చేరుకొ ని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అక్కడ నుంచి ఓపెన్‌టాప్ వాహనంపై వేలాది బైకులతో ర్యాలీగా కార్యకర్తలు ముందుకు కదులుగా వారి వెనక బాలకృష్ణ నాయకులకు, కార్యకర్త లకు, ప్రజలకు అభివాదం చేస్తూ వెళ్లారు. మొదట బెంగళూరు రోడ్డులో ఉన్న వాల్మీకి, పొట్టి శ్రీరాములు, గాంధీ, ఎన్టీఆర్, అంబేడ్కర్, శ్రీకృష్ణ దేవరాయులు, కనకదాస విగ్రహాలకు దారివెంట పూలమా లలు వేసి నివాళి అర్పించారు. ర్యాలీలో తమిళ కాలనీ వద్ద చిన్నారిని ఎత్తుకొని ముద్దాడారు. గాంధీ సర్కిల్లో టీడీపీ నాయకుడు మంగేష్, యుగంధర్ భారీ యాపిల్‌తో తయారుచేసిన గజ మాలతో సత్కరిం చారు. అనంతపురం పార్లమెంట్ టీడీపీ ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీ నారాయణ బాలకృష్ణకు బొకే అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



గాంధీ సర్కిల్‌లో యాపిల్ గజమాలతో సత్కరించిన మంగేష్, యుగంధర్



ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న బాలకృష్ణ

కార్తీక్‌పై దాడి.. ఎనిమిది మందిపై కేసు

● సబ్ కలెక్టర్ ఎదుట వైసీపీ యువజన అధ్యక్షుడి బైండోవర్
● హత్యకు యత్నించినా చిన్నకేసుతో సరిపెట్టారు : బాధితుడు

హిందూపురం, ఏప్రిల్ 6: వైసీపీ ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్ ఆ పార్టీ పదవికి రాజీనామా చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ వైసీపీ నాయకుడు కార్తీక్ శుక్రవారం రాత్రి టపాసులు పేల్చి మద్దతు తెలి పాడు. ఇది జీర్ణించుకోలేని వైసీపీ యువజన జిల్లా అధ్యక్షుడు వాల్మీకి లోకేష్‌తోపాటు అమర్నాథ్‌రెడ్డి, హోటల్ సుధీర్, సాయికిరణ్‌గౌడ్, షేక్షా, హరేంద్రనాథ్, మధుసూదన్ భాస్కర్, తిరుమలేష్ వీడీ రోడ్డులో ఉన్న కార్తీక్‌వద్దకు వెళ్లి టపాసులు ఎందుకు కాల్చావని మండిపడ్డారు. వీరంతా కార్తీక్‌ను చుట్టుముట్టి విచక్షణా రహితంగా దాడిచేశారు. తీవ్రంగా గాయపడిన కార్తీక్‌ను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన ఫిర్యాదు మేరకు తొమ్మిది మందిపై 324, 506 సెక్షన్‌ల కింద కేసు నమోదుచే సినట్లు టూటౌన్ సీఐ రియాజ్‌అహ్మద్ తెలిపారు. అయితే వీరిని తహ సీల్దార్ వద్ద బైండోవర్ చేశామన్నారు. వాల్మీకి లోకేష్‌ను పెనుకొండ సబ్ కలెక్టర్‌వద్ద హాజరు పరిచి బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఏడా దిపాటు అతను ఏమి చేసినా చర్యలు ఉంటాయన్నారు. ఇదిలా ఉంటే తొమ్మిది మంది చుట్టుముట్టి నన్ను చంపడానికి ప్రయత్నించినా మామూ లుకేసు నమోదుచేసి చేతులు దులుపుకున్నారని బాధితుడు కార్తీక్ విలేక రుల ముందు ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు న్యాయం చేయకపోతే పోలీసు ఉన్నతాధికారులతోపాటు రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తానన్నారు. నాపై హత్యాయత్నం చేసినా ఇంత చిన్న కేసు పెట్టడం సబబు కాదన్నారు. గాయపడిన కార్తీక్‌ను టీడీపీ నాయకులు కౌన్సిలర్ రాఘవేంద్ర, నాగరాజు, మంజునాథ్, చైతన్య పరామర్శించారు.



కార్తీక్‌ను పరామర్శిస్తున్న టీడీపీ నాయకులు

ఉగాది పూటా కూలీలకు పస్తులేనా జగనన్నా?

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి

మడకశిర, ఏప్రిల్ 6: ఉపాధి కూలీలకు పండగ పూటా పస్తు లేనా జగనన్నా అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి ప్రశ్నిం చారు. ఆయన విలేకరులతో శనివారం మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన కూలీలకు రూ.40 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. కాంట్రాక్ట ర్లకు, సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలకు నిధులు దారి మళ్లించిన ముఖ్యమంత్రికి నిరుపేద కూలీల ఆకలి తీర్చడానికి మనసు రావడం లేదన్నారు. జనవరి 28 నుంచి కూలీల ఖాతాలలోకి వేతనాలు జమ కాక వారు వలస బాట పడుతున్నారన్నారు. వేసవిలో రోజుకు 40 వేల మంది కూలీలు పనులకు వెళ్లాల్సి ఉండగా, ప్రస్తుతం 20 వేలకు మించడం లేదన్నారు. రెక్కాడితే డొక్కాడని ఉపాధి కార్మికులకు 9 నెలల వేతనాలను ఉగాది పండుగలోపే వారి ఖాతాలలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

భక్తరహళ్లి హుండీ ఆదాయం రూ.20.75 లక్షలు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న అర్చకులు

మడకశిర రూరల్, ఏప్రిల్ 6: మండలంలోని ప్రసిద్ధిచెందన భక్తరహళ్లి నరసింహస్వామి, జిల్లేడగుంట ఆంజనేయస్వామి ఆల యాల హుండీ ఆదాయం రూ.20.75 లక్షలు వచ్చినట్లు దేవదాయ శాఖ డీఈఓ నరసంహరాజు, ఈఓ నరసంహమూర్తి తెలిపారు. ఆంజనేయస్వామి హుండీ ఆదాయం రూ.10.31 లక్షలు, నరసంహ స్వామి హుండీ ఆదాయం రూ.10.44 లక్షలు వచ్చినట్లు వారు తెలి పారు. ఈ మొత్తాన్ని బ్యాంక్‌లో జమ చేయనున్నట్లు తెలిపారు.

మందలపల్లిలో నేడు 'జయహో బీసీ'

గుడిబండ, ఏప్రిల్ 6: మండలంలోని మందలపల్లి పంచాయతీ గ్రామాల్లో ఆదివారం జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు మాజీ ఎంపీపీ ఎస్‌హెచ్‌రాయుడు, నాయకులు మారేగౌడ్, రమేష్, కాంతరాజు తెలిపారు. కార్యక్రమానికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న హాజరవుతున్నట్లు వారు తెలిపారు. మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు. అలాగే ఎన్నికల ప్రచారాన్ని దిన్నేహట్టి, మందల పల్లి, ఎంఎస్ తండా, సీసీగిరి, భైరేపల్లి గ్రామాల్లో నిర్వహించను న్నట్లు తెలిపారు.

సర్వేరాళ్లను కప్పేశారు



సర్వేరాళ్లను ఒక్కచోట చేర్చి కప్పేసిన దృశ్యం

మడకశిర రూరల్, ఏప్రిల్ 6: బహిరంగ ప్రదేశాల్లో ఉన్న జగ నన్న భూరక్ష 2020 సర్వేరాళ్లను అధికారులు ఒక్కోచోటికి చేర్చి కప్పే శారు. ఆంధ్రజ్యోతిలో శనివారం పచురితమైన వీటికి కోడ్ వర్తిం చదా అనే కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. ఎన్ని కల అధికారి నోటీసులు ఇవ్వడంతో అధికారులు వెంటనే కల్లుమర్రి గ్రామానికి వెళ్లి హాస్టల్ అవరణలో ఉన్న సర్వేరాళ్లను కప్పేశారు.

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే మడకశిర అభివృద్ధి

● సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి

రొళ్ల, ఏప్రిల్ 6: కాంగ్రెస్ పార్టీ హయాంలోనే మడకశిర అభి వృద్ధి చెందిందని సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అన్నారు. మళ్లీ మడకశిర పిలుస్తోంది కార్యక్ర మంలో భాగంగా రొళ్ల మండలం హొట్టేబెట్ట గ్రామంలోని మారెమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మండల అధ్యక్షుడు గౌడప్ప ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రఘువీరా రెడ్డి మాట్లాడుతూ గతంలో చేసిన అభివృద్ధి మాత్రమే నేటికీ కనిపి స్తోందన్నారు. వైసీపీ, టీడీపీ పార్టీల హయాంలో ఎలాంటి అభి వృద్ధి జరగలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, ప్రత్యేక హోదా, మడక శిరలో అన్ని చెరువులకు రెండు సంవత్సరాల్లో నీరు, కుటుం బంలో ఒక మహిళకు రూ.8333 అందిస్తామన్నారు. 30 వైసీపీ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. చేరినవారిలో మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, నాగేంద్రప్ప, దాసప్ప, హనుమంతరా యప్ప, శ్రీరామప్ప, అగ్రహారం సన్నకృష్ణగౌడ్ తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ నాయకులు నాగరాజు, దొడ్డమారప్ప, సతీష్, అన్వర్, జీరిగప్ప, బొమ్మణ్ణ, ముడుపేగౌడ్ పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ



ముస్లింలకు కిట్లు పంపిణీ చేస్తున్న కమిటీ సభ్యులు

గోరంట్ల, ఏప్రిల్ 6: పట్టణంలోని ఉర్దూ పాఠశాల సమీపంలో జమియత్ ఉల్మా ఏ హింద్ కమిటీ రంజాన్ సందర్భంగా శనివార ం తోఫా కిట్లు పంపిణీ ప్రారంభించారు. జమియత్ ఉల్మా ఆధ్వ ర్యంలో ప్రతి ఏటా రంజాన్ తోఫాతోపాటు, రక్తదాన శిబిరాలు, ఉచిత ఖత్నా తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మండలంలో ఆరుగురు నిరుపేద కుటుంబా లకు రంజాన్ తోఫా అందించారు. పేద, ధనిక అనే తేడాలేకుండా అందరూ సంతోషంగా రంజాన్ జరుపుకోవాలని కోరారు. కమిటీ అధ్యక్షుడు మౌలానా షఫీవల్లా, మౌలానాలు ముజీర్, రహిమాన్, అబ్దుల్లా, ముజీబుల్లా, అతావుల్లా, జావీద్, షానవాజ్, కలీముల్లా, మునాఫా, హారూన్, ముస్తఫా, ముక్తియార్, హరీఫ్, అజంతుల్లా, ఇషాక్, బాబా, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

జంపింగ్ రోప్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

చిలమత్తూరు, ఏప్రిల్ 6: జంపింగ్ రోప్ క్రీడలో మండల కేంద్రంలోని ఎస్ఎస్‌వైపీఎన్ పాఠశాలకు చెందిన విష్ణువర్ధన్ నా యక్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో బంగారు పత కం సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ భాస్కర‌రెడ్డి శనివారం ఓ ప్రక టనలో తెలిపారు. పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విష్ణువర్ధ న్ నాయక్ పాఠశాల స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబ రిచి జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపికై రజిత పతకం సాధించాడన్నారు అనంతరం జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడన్నారు. విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యాశాఖ అధికారుల వల్లే ప్రభుత్వ విద్య నాశనం

హిందూపురం అర్బన్, ఏప్రిల్ 6: విద్యాశాఖ అధికారుల వల్లే ప్రభుత్వ విద్య నాశనమవుతోందని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపిం చారు. ప్రతి ఏడాది ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని విద్యార్థి సంఘాలు తెలుపుతున్నా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టడం లేదన్నారు. శనివారం స్థానిక బీసీ హాస్టల్ వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపా ధ్యక్షుడు బాబావలి ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా విద్యా సంవ త్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్ విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించి దోపిడీకి పాల్పడుతున్నాయన్నారు. ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసినా స్పందన లేదన్నారు. విద్యార్థుల తల్లితండ్రుల వద్ద లక్షలాది రూపాయలు ఫీజులు దండు కుని కనీస సౌకర్యాలు కూడా సంస్థలు ఏర్పాటు చేయలేదన్నారు. తమ పిల్లలు పెద్ద చదువులు చదవాలని తల్లితండ్రులు అప్పులు చేసి చదివిస్తున్నారన్నారు. కళాశాలల్లో తాగునీరు, మరుగుదొడ్ల వసతి కూడా సరిగా ఉండదన్నారు. విద్యార్థులకు అన్యాయం జరిగితే ఎస్ఎ ఫఐ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు తరుణ్, జస్వంత్, పవన్, ఉదయ్, హేమంత్, సంతోష్, సురేష్, ధనుష్, తిరుమలేష్, రఘు, కిరణ్ పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కలిసికట్టుగా పనిచేద్దాం : బీకే



నాయకులతో మాట్లాడుతున్న బీకే

రొద్దం, ఏప్రిల్ 6: నాయకులు, కార్యకర్తలు మనస్పర్థలు వీడి కలిసికట్టుగా పనిచేద్దామని టీడీపీ హిందూపురం ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారధి అన్నారు. శనివారం రొద్దం మండల ఆర్.మరువపల్లి గ్రామంలో మడకశిర నియోజక వర్గం, గోరంట్ల మండలం వెంకటరమణపల్లి, పులేరు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు బీకేను కలిసి సన్మానించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా ఐకమత్యంగా పనిచేసి పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని బీకే సూచించారు. వైసీపీ అవినీతి, అరాచకాలను ఎండగడుతూ సూపర్‌సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. తెలుగు రైతు కార్యదర్శి జీవీపీ నాయుడు, నరసింహులు, సుబ్బరత్నమ్మ, చంద్ర శేఖర్, నరహరి, రాజప్ప, పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

● టీడీపీ నాయకుడు ప్యారూసాబ్



ప్యారుసాబ్, హిదాయత్‌ను పరామర్శిస్తున్న టీడీపీ నాయకులు

హిందూపురం అర్బన్, ఏప్రిల్ 6: వైసీపీ నాయకులు అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని టీడీపీ నాయకుడు ఎండీఎస్ ప్యారుసాబ్, ఆయన కుమారుడు హిదాయతుల్లా అన్నారు. ఫిబ్రవరి 26న గడ్డమీద ప్రాంతంలో చిన్నపాటి గొడవ చోటు చేసుకుందన్నారు. అయితే ఆ గొడవలో హిదాయ తుల్లా, ఆయన సోదరుడు ఇందాద్ లేకున్నా వారిపై వైసీపీ నాయకులు పోలీ సులను పురమాయించి హత్యాయత్నం కేసు నమోదు చేయించారన్నారు. అదే విధంగా తమతో పాటు మరో ఇద్దరు తౌసీఫ్, నయాజ్‌లపై కూడా పోలీ సులు అక్రమంగా కేసులు నమోదు చేసి వైసీపీకి తొత్తులుగా మారారని విమర్శించారు. అంతిమ విజయం న్యాయానిదేనని, ఎప్పటికైనా న్యాయమే నిలుస్తుందన్నారు. హై కోర్టు స్టే కూడా ఇచ్చిందన్నారు. దీంతో శనివారం ఉదయం టీడీపీ నాయకుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, రాజకీయ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ప్యారూసాబ్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు.

ఎక్స్‌కవేటర్ సీజ్



ఇసుక తరలింపులో పట్టుబడిన ఎక్స్‌కవేటర్

పెనుకొండ టౌన్(సోమందేపల్లి), ఏప్రిల్ 6: అక్రమంగా చెరువు మట్టి తరలిస్తున్న ఎక్స్‌కేవటర్‌ను ఇరిగేషన్ అధికారులు పట్టుకుని స్టేషన్‌కు తరలిం చారు. శనివారం మాగేచెరువు గ్రామ చెరువులో ఎక్స్‌కవేటర్‌తో మట్టి తరలి స్తున్న విషయం అధికారుల దృష్టికి రావడంతో వాటిని అడ్డుకున్నారు. స్థానిక పోలీసుల సాయంతో పనులు ఆపి కేసు నమోదుచేశారు. అక్రమ మట్టి తర లింపు, అపరాధ రుసుం ఎంతవేయాలన్నది ఉన్నతాధికారులు నిర్ణయం తీసు కుంటారని ఇరిగేషన్ ఏఈ ప్రసన్నకుమార్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత



రేషన్ బియ్యాన్ని పట్టుకున్న విజిలెన్స్, పౌరసరఫరాలశాఖ అధికారులు

పెనుకొండ రూరల్, ఏప్రిల్ 6: అక్రమంగా తరలిస్తున్న 29 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. ధర్మవరం నుంచి టాటాసుమోలో షేక్ ఇమాం 22 క్వింటాళ్లు, ఆటో డ్రైవర్ 7 క్వింటాళ్లు ధర్మ వరం నుంచి కర్ణాటకకు తరలిస్తున్నారని సమాచారం అందడంతో విజిలెన్స్ సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ ఫణీంద్రరెడ్డి, సీఐ ప్రభావతి, కియ పరిశ్రమ వద్దకు చేరుకుని వాహనాన్ని పట్టుకున్నారు. అందులో తనిఖీ చేయగా 29 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని పెనుకొండ తహసీల్దార్‌కు అప్పగించినట్లు వారు తెలిపారు.

బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి



మాట్లాడుతున్న జిల్లా కోఆర్డినేటర్ మహేష్

పెనుకొండ, ఏప్రిల్ 6: బాలికల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపా లని సీడీపీఓ శాంతలక్ష్మి సూచించారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో శని వారం సీడీపీఓ ఆధ్వర్యంలో ఆడపిల్లలను రక్షిద్దాం, చదివిద్దాం అనే నినాదంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పోక్సో చట్టం, గుడ్‌ట చ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఆడపిల్లలకు ఏ సమస్య ఎదురైనా వెంటనే 1098కు కాల్‌చేసి రక్షణ పొందాలన్నారు. బాల్య వివాహాలు జరగ కుండా చూడాలన్నారు. పిల్లల హక్కులు, ఫ్రీ స్కూల్ తదితర విషయాలపై వివరించారు. జిల్లా కోఆర్డినేటర్ మహేష్, సూపర్‌వైజర్లు అనురాధ, సుజాత, పుష్పలత, యర్రమ్మ, ఐసీడీఎస్ సిబ్బంది మురళి, భాస్కర్, అంగనవాడీ కార్య కర్తలు పాల్గొన్నారు.